

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక

# రూ.15 కోట్ల టెండర్ మళ్లీ రద్దు..?


Department Name
MUNICIPALITIES - TELANGANA
Circle/Division
MUNICIPALITIES - TELANGANA-Mothkur Municipality
Tender ID
711960
Enquiry/IFB/Tender Notice Number
E1/MCM/19/2025-26
Name of Project
Laying of BT roads, CC roads, Construction of Study circles, construction of compound wall and development o
Municiplaity
Name of Work
Laying of BT roads various wards in Mothkur Municipality,Laying of CC roads in various wards in Mothkur Munic
Jagjeevan Ram Study circles, construction of compound wall at Govt. Jr. College, Library and Dumping yard and
Beautification in Mothkur Municipality Under Nagarabhivrudhi Funds-2nd call
Estimated Contract Value(INR)
116322277.00 ( Eleven Crore Sixty Three Lakh Twenty Two Thousand Two Hundred and Seventy Seven Rupees
Package number
N/A
Period of Completion/ Delivery Period (in months)
12
Type of Work
Civil Engineering Works
Bidding Type
OPEN
Bid Call (Numbers)
Short Tender Notice - 1st Call
Tender Category
WORKS

- గత నెలలో టెండర్ నోటిఫికేషన్ వేసిన ఇన్‌చార్జి కమిషనర్
- కౌన్సిల్ ఆమోదం లేకుండా నోటిఫికేషన్ వేయడంపై వైస్ చైర్మన్, కౌన్సిలర్ల ఆగ్రహం
- స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ భాస్కర్‌రావుకు కౌన్సిలర్ల ఫిర్యాదు
- రెండోసారి కూడా రద్దయిన నోటిఫికేషన్
- తనకేం తెలియదంటున్న ఇన్‌చార్జి కమిషనర్
- ఏమాత్రం వెనక్కి తగ్గని ఎమ్మెల్యే, కాంగ్రెస్ కౌన్సిలర్లు




ప్రజావారధి/మోత్కూరు

మోత్కూరు మున్సిపాలిటీకి మంజూరైన రూ.15 కోట్ల నిధులతో చేపట్టే డెవలప్‌మెంట్ పనుల కోసం రెండోసారి కూడా వేసిన టెండర్ నోటిఫికేషన్ రద్దయినట్టు తెలిసింది. ఈ నిధులపై తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, కాంగ్రెస్ కౌన్సిలర్ల మధ్య విభేధాలు తలెత్తడంతో గతంలోనే ఒకసారి టెండర్ రద్దవగా, తాజాగా రెండోసారి కూడా వేసిన టెండర్ నోటిఫికేషన్ రద్దయినట్టు సమాచారం. మోత్కూరు మున్సిపాలిటీకి ఇటీవల కొత్తగా వచ్చిన ఇన్‌చార్జి కమిషనర్ నర్సయ్య కౌన్సిలర్లకు సమాచారం ఇవ్వకుండా, కౌన్సిల్ ఆమోదం లేకుండానే జూన్ 29న టెండర్ నోటిఫికేషన్ ఇచ్చారు. ఈనెల 6న సాయంత్రం 4.30కి ఆ టెండర్ నోటిఫికేషన్ సమయం ముగిసింది. విషయం ఆలస్యంగా తెలియడంతో తమకు చెప్పకుండా టెండర్ నోటిఫికేషన్ ఎలా వేస్తారని, ఇదివరకే తమ అనుమతి లేకుండా వేసిన టెండర్‌ను కౌన్సిల్ తీర్మానంతో రద్దు చేయించామని, మళ్లీ అదే విధంగా దొంగచాటుగా నోటిఫికేషన్ ఎలా వేస్తారని మున్సిపల్ వైస్ చైర్మన్‌తో సహా కాంగ్రెస్ కౌన్సిలర్లు ఇన్‌చార్జి కమిషనర్‌పై అగ్గిమీద గుగ్గిలం అయ్యారు. ఆ విషయంపై మాట్లాడేందుకు కూడా సమయం ఇవ్వకపోవడంతో ఆయన తీరుపై దునుమాడారు. దీంతో ఆగ్రహించిన వైస్ చైర్మన్, కాంగ్రెస్ కౌన్సిలర్లతో పాటు బీఆర్ఎస్ ముగ్గురు కౌన్సిలర్లు తమకు చెప్పకుండా, కౌన్సిల్ తీర్మానం లేకుండా వేసిన టెండర్‌ను రద్దు చేయాలని, ఇన్‌చార్జి కమిషనర్‌పై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ యాదాద్రి స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ భాస్కర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో టెండర్ నోటిఫికేషన్ మరోసారి రద్దు కావడం చర్చనీయాంశమైంది.

## తనకేం తెలియదంటున్న ఇన్‌చార్జి కమిషనర్

రెండోసారి వేసిన టెండర్ నోటిఫికేషన్‌పై మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ నర్సయ్య తనకేం తెలియదంటున్నారు. టెండర్ నోటిఫికేషన్‌పై టెండర్ రద్దయ్యిందా లేక ఎంత మంది టెండర్లు వేశారు..ఎవరికి ఖరారయ్యింది..అసలు ఎవరూ టెండర్ వేయలేదా అన్నదానిపై ఆయన్ను వివరణ కోరగా తనకేం తెలియదని, సంబంధిత శాఖ ఏఈని అడిగి చెప్తానన్నారు. టెండర్ నోటిఫికేషన్ ఇచ్చినప్పుడు ఆ తదుపరి సమాచారం ఆయనకు ఎలా ఉండదో అర్థం కాని విషయం.

## ఏమాత్రం వెనక్కి తగ్గని ఎమ్మెల్యే, కాంగ్రెస్ కౌన్సిలర్లు



రూ.15 కోట్ల నిధుల పంచాదిపై ఇటు ఎమ్మెల్యే, అటు కాంగ్రెస్ కౌన్సిలర్లు ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు. ఎమ్మెల్యే, ఎంపీ వర్గాలుగా కాంగ్రెస్ కౌన్సిలర్లు విడిపోవడంతో మెజార్టీ ఎంపీ వర్గం కౌన్సిలర్లు వైస్ చైర్మన్‌తో పాటు ఆరుగురు ఒకవైపు ఉండటంతో ఎమ్మెల్యే, చైర్మన్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని వారు వ్యతిరేకిస్తున్నారు. ఆరుగురు కాంగ్రెస్ కౌన్సిలర్లకు తోడు సందర్భాన్ని బట్టి బీఆర్ఎస్ ముగ్గురు కౌన్సిలర్లు కూడా మద్దతునిస్తుండటంతో వారి బలం తొమ్మిదికి చేరింది. చైర్మన్‌తో పాటు మరో ఇద్దరు కౌన్సిలర్లు మాత్రమే ఒకవైపు ఉండటంతో తీర్మానాల సమయంలో తొమ్మిది మంది కౌన్సిలర్లు ఒకేతాటిపై ఉంటున్నారు. ఈ నేపథ్యంలో గతంలో వేసిన టెండర్ కూడా మెజార్టీ 9 మంది కౌన్సిలర్ల తీర్మానంతోనే రద్దయ్యింది. మున్సిపల్ కోఆప్షన్ పదవులపై కూడా అదే పేచీ నెలకొనడంతో ఎమ్మెల్యే సూచించిన వ్యక్తులను వారు వ్యతిరేకిస్తుండటంతో ఐదు నెలలుగా ఆ పదవులు భర్తీ కాకుండా పెండింగ్‌లోనే ఉన్నాయి. రూ.15 కోట్ల టెండర్ పంచాదిపై కూడా అదే సినిమా నడుస్తోంది. చర్చలు జరిపి శుభం కార్డు వేస్తారా లేదా అన్నది చూడాలి.